GHMC hmda TS-bPASS
MAKAM GANGADHAR NETHA
President (GHMC)
Telangana Building Planners Association
E-mail ID : sriswamiplanners@gmail.com
వాస్తుకి బిల్డింగ్ ప్లానింగ్, నక్ష చేయబడును
డిజిటల్ లాండ్స్ సర్వే, లే-అవుట్లు,
నక్ష ప్లానింగ్ చేయబడును,
Auto DCR Online Up Loading, Pre DCR Cad Drawing
భవన నిర్మాణం దరఖాస్తు కొరకు సంప్రదించండి.
SRI SWAMI ASSOCIATES
ARCHITECTS•ENGINEERS•SURVEYORS
We Undertake Building Plans, Lay-Out Plans & Permissons, LRS, BRS, Tax Assesments
GHMC, HMDA, DTCP, TS-bpass - Layout's, Building Permissions
H.No. 11-5-565, Bhagya Laxmi Towers, Opp: GHMC Circle Office, Saroornagar, Hyderabad - 500035
Mob : 9393929595

HAPPY Independence DAY
క్రైమ్ THE మిర్రర్ ®
Voice of Anti Corruption
తెలంగాణ జిల్లాలు
శనివారం 11-10-2025 పబ్లిషింగ్ సెంటర్ : హైదరాబాద్



# దక్షిణ అయోధ్యకు "నూతన"శోభ

- భద్రాద్రి రామాలయం అభివృద్ధి పనులకు వేగం పెంచాలి
- ఆలయ విస్తరణ,ప్రాకార నిర్మాణాలపై ప్రత్యేక దృష్టి
- టిటిడి ఆధ్వర్యంలో ఖమ్మంలో వెంకటేశ్వర స్వామి ఆలయ నిర్మాణం స్థల పరిశీలన,
- దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజ రామయ్యర్‌తో మంత్రి"తుమ్మల" సమీక్ష

**ఖమ్మం,(క్రైమ్ మిర్రర్):** దక్షిణ అయోధ్య భద్రాద్రి సీతారామచంద్రస్వామి ఆలయానికి నూతన శోభ సంతరించుకొనుందని ప్రజల హృదయాల్లో ప్రత్యేక స్థానం సంపాదించిన భద్రాద్రి ఆలయ అభివృద్ధి పనులపై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని, పనులు శరవేగంగా చేపట్టాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మాత్యులు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆదేశించారు. శుక్రవారం సచివాలయంలో ఉన్నత స్థాయి సమీక్షా సమావేశంలో దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజ రామయ్యర్‌తో పాటు ఆలయ అభివృద్ధి అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల వివిధ శాఖల అధికారులకు పలు ఆదేశాలు జారీ చేశారు, ఇందులో భాగంగా భద్రాద్రి రామాలయం అభివృద్ధి పనుల్లో ముందుగా మాడ వీధుల విస్తరణకు దిశా నిర్దేశం చేస్తూ "ఆలయ విస్తరణ కోసం భూసేకరణ పూర్తయిందని, ప్రస్తుతం ఆలయం చుట్టూ ఉన్న మాడ వీధుల విస్తరణ పనులు, ప్రాకార గోడల నిర్మాణాలు తక్షణమే ప్రారంభించాలని మంత్రి తుమ్మల కోరారు, ఆగమశాస్త్ర ప్రమాణాలకు అనుగుణంగా ఆర్కిటెక్ట్ రూపొందించిన డిజైన్లను ఫైనల్ చేసి ఆలయ రూపకల్పనను వేగవంతం చేయాలని సూచించారు.

మిగతా 2లో

### ఆగమశాస్త్రానికి అనుగుణంగా రూపకల్పన....

ఆలయ నిర్మాణంలో ప్రతి అంశం ఆగమశాస్త్రం ప్రకారం ఉండేలా జాగ్రత్తలు తీసుకోవాలని మంత్రి తుమ్మల అధికారులను ఆదేశించారు. "భద్రాద్రి ఆలయాన్ని ఆధ్యాత్మిక కేంద్రంగా తీర్చిదిద్దడమే లక్ష్యమని, దీనిలో ఏ దశలోనూ నిర్లక్ష్యం ఉండరాదని మంత్రి తుమ్మల స్పష్టం చేశారు.



# ఇంజినీరింగ్ కాలేజీలో భారీ చోరీ!

- రూ. 1.07 కోట్లు దొంగిలించిన దొంగలు
- తెలిసిన వారి పనా..? పాత నేరస్తుల పనా..?
- సీసీ కెమెరాల హార్డ్‌డిస్కులు సైతం అపహరణ
- విలాసాల దొంగ బత్తుల ప్రభాకర్ వచ్చాడా!

2లో

# సమాచార హక్కు చట్టం-ప్రజల హక్కుల పరిరక్షణకు శక్తివంతమైన సాధనం

- అన్ని శాఖల సమగ్ర సమాచారం ఆన్లైన్లో పొందుపరచాలి
- జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్




**ఖమ్మం,(క్రైమ్ మిర్రర్):** ప్రతి పౌరుడు సమాచార హక్కు చట్టం గురించి అవగాహన పెంపొందించుకుని, దాని ద్వారా ప్రభుత్వ కార్యకలాపాలపై సమాచారం పొందడమే కాకుండా ప్రజాస్వామ్య పరిపాలనలో భాగస్వామ్యులవ్వాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ పిలుపునిచ్చారు. సమాచార హక్కు చట్టం 2005 అమలులోకి వచ్చి 20 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా, శుక్రవారం ఐ డి ఓ సి కార్యాలయం సమావేశ మందిరంలో జిల్లా స్థాయి అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ జితేష్

# దక్షిణ అయోధ్యకు “నూతన”శోభ



భక్తులకు వసతి, రవాణా, పార్కింగ్, నీటి సదుపాయాలు వంటి మౌలిక వసతులు కల్పించేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని మంత్రి తుమ్మల సూచించారు. భద్రాద్రి రామాలయం పునరుద్ధరణ పూర్తయిన తర్వాత దేశవ్యాప్తంగా భక్తులను ఆకర్షించేలా ఉండాలని అన్నారు.

**అభివృద్ధి పనులపై నిరంతర పర్యవేక్షణ....**

ఆలయ అభివృద్ధి పనులు సమయ పాలన ప్రకారం సాగుతున్నాయో లేదో నిరంతరంగా పర్యవేక్షించాలని మంత్రి తుమ్మల ఆదేశించారు. ప్రతి దశ పనుల పురోగతిపై అధికారులు సమయానుకూల నివేదికలు సమర్పించాలని సూచించారు. భద్రాద్రి రామాలయం పునరుద్ధరణ పనులు పూర్తయిన వెంటనే అక్కడ విశాలమైన యజ్ఞశాల, రామకోట మాడ వీధులు, ఆధునిక కట్టడాలతో కొత్త చరిత్ర సృష్టించనున్నట్లు ఆయన తెలిపారు.

**రాష్ట్రంలో ఆధ్యాత్మిక పునరుజ్జీవనం లక్ష్యం...**

రాష్ట్రంలోని ప్రాముఖ్యమైన దేవాలయాల అభివృద్ధికి ప్రాధాన్యం ఇస్తున్నామని మంత్రి తెలిపారు. భక్తుల విశ్వాసాన్ని కాపాడేలా దేవాదాయ శాఖ పనులు పారదర్శకంగా కొనసాగుతున్నాయని, భద్రాద్రి రామాలయం అభివృద్ధి ద్వారా తెలంగాణలో ఆధ్యాత్మిక పునరుజ్జీవనానికి నాంది పలుకుతుందని అన్నారు. ప్రభుత్వం భక్తుల నమ్మకాన్ని కాపాడే విధంగా దేవాదాయ శాఖను పారదర్శకంగా నడిపిస్తుందని, ఆలయాల సంస్కృతి, సంప్రదాయాలు, ఆచారాలను కాపాడుతూ అభివృద్ధిని సమతుల్యంగా కొనసాగిస్తాం” అని మంత్రి స్పష్టం చేశారు.

**ఖమ్మంలో టిటిడి ఆధ్వర్యంలో ఆలయ నిర్మాణం**

తిరుమల తిరుపతి దేవస్థానం (టిటిడి) ఆధ్వర్యంలో ఖమ్మం నగరంలో వెంకటేశ్వర స్వామి ఆలయం నిర్మించేందుకు రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిందని , దీని కోసం మూడు అనువైన ప్రాంతాలను జిల్లా కలెక్టర్ టిటిడి అధికారులకు ప్రతిపాదించినట్లు తెలిపారు. ఈనెల 14న సోమవారం టిటిడి అధికారులు ఖమ్మం నగరానికి వచ్చి క్షేత్ర స్థాయిలో పరిశీలన జరిపి ఆలయ స్థలాన్ని ఖరారు చేస్తారని మంత్రి తుమ్మల వెల్లడించారు. నూతన ఆలయం నిర్మాణం పూర్తయితే ఖమ్మం జిల్లాలో భక్తి, పర్యాటక రంగాలు వేగంగా అభివృద్ధి చెందుతాయని ఆయన అభిప్రాయపడ్డారు. తిరుమల తత్వం, శ్రీ వెంకటేశ్వర స్వామి ఆశీస్సులతో భక్తులకు మరింత దగ్గరగా ఆధ్యాత్మిక వాతావరణం ఏర్పడుతుందని తుమ్మల అన్నారు.

# గిరిజన హాస్టల్ కార్మికుల వేతనాలు పెంచాలి



**ఖమ్మం,(క్రైమ్ మిర్రర్):** గిరిజన ఆశ్రమ పాఠశాలలు, హాస్టళ్లలో పనిచేస్తున్న డైలీవేజ్,కాంటినిజెంట్ వర్కర్ల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని,కార్మికులకు వేతనాలు తక్షణమే పెంచాలని,జీవో 64ను రద్దు చేయాలని తెలంగాణ ప్రజా ఫ్రంట్ ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎట్టి ప్రశాంత్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గిరిజన విద్యార్థినీ విద్యార్థులకు సేవలు అందిస్తున్న డైలీ వేజెస్ వర్కర్ల న్యాయమైన డిమాండ్లను వెంటనే పరిష్కరించి గత 29రోజులుగా చేస్తున్న సమ్మెను విరమింప చేయాలని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేశారు. అనంతరం ఆశ్రమ ఉన్నత పాఠశాల గంగారంలోని సమ్మె శిబిరాన్ని తెలంగాణ ప్రజా ఫ్రంట్ ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎట్టి ప్రసాద్ శుక్రవారం సందర్శించి సంఘీభావాన్ని,మద్దతును తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోని అన్ని ఆశ్రమ పాఠశాలలలో గత 30 సంవత్సరాలుగా అరకొర జీతాలతో పని చేస్తూ గిరిజన విద్యార్థిని, విద్యార్థులకు సకాలంలో అన్ని సేవలు అందిస్తూ,పాఠశాలలు సజావుగా నడవడానికి నిరంతరం సేవలు అందిస్తున్న డైలీ వేజెస్ వర్కర్లను ఔట్సోర్సింగ్ వర్కర్లుగా మారుస్తూ వారి వేతనాన్ని తగ్గించడం సరైనది కాదని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. వెంటనే ఔట్సోర్సింగ్ వర్కర్లుగా మారుస్తూ జారీ చేసిన జీ.ఓ.64ను వెనక్కి తీసుకొని గతంలో మాదిరిగా వారికి ఇస్తున్న వేతనాలను చెల్లించాలని అన్నారు. హెల్త్ కార్డులు జారీ చేయాలని, మరణించిన వర్కర్లల కుటుంబంలో ఒకరికి డైలీ వేజెస్ వర్కర్ గా ఉద్యోగం ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. 25లక్షల రూపాయల ఎక్స్గ్రేషియా చెల్లించాలని,10 లక్షల రూపాయల ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. సెప్టెంబర్ 12 నుండి ప్రారంభం అయిన నిరవధిక సమ్మె లో 29రోజులుగా ఎం.ద్వాలీ, ఈ.సీతమ్మ,బిజ్జ.లక్ష్మయ్య, కోరం. సమ్మక్క,కంగల.సరిత, జోగ.ముత్తమ్మ లు పాల్గొంటున్నారు.

## ఇంజినీరింగ్ కాలేజీలో భారీ చోరీ!

నగర శివారులోని ఓ ఇంజినీరింగ్ కాలేజీలో కోటి రూపాయలు గుర్తుతెలియని వ్యక్తులు చోరీ చేశారు. ప్రతి నిత్యం వందలాది మంది సిబ్బంది, వేలాది మంది సిబ్బంది కాలేజీ ఆవరణలో తిరుగుతుండడం, సీసీ కెమెరాలు, సెక్యూరిటీ సిబ్బంది నిఘా ఉన్నా కాలేజీలోకి చొరబడి గుర్తుతెలియని వ్యక్తులు భారీగా నగదు అపహరించడం సంచలనం రేపుతుంది. ఇది ఇంటి దొంగల పనా%ా%? కరుడు గట్టిన దొంగ, ఏపీ పోలీసుల కండ్లు గప్పి 15 రోజుల క్రితం పరారయిన బత్తుల ప్రభాకర్ పనా? అనే సందేహాలు వ్యక్తమవుతున్నాయి. సీసీ కెమెరాల హార్డ్ డిస్కలను కూడా దొంగలు ఎత్తుకెళ్లారు. ఎక్కడ సీసీ కెమెరాల హార్డ్డిస్కలున్నాయి.. ఎక్కడెక్కడ సీసీ కెమెరాలున్నాయానే విషయాన్ని తెలుసుకున్న తరువాతే దొంగలు తమ చేతివాటాన్ని ప్రదర్శించి ఉంటారని పోలీసులు భావిస్తున్నారు. ఈ ఘటనకు సంబంధించిన వివరాలు పోలీసులు, స్థానికుల కథనం ప్రకారం.. అబ్దుల్లాపూర్మెట్లో కల్వకుర్తి అధికార పార్టీ ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డికి చెందిన బ్రిలియంట్ విద్యా సంస్థలకు సంబంధించి కేఎన్ఆర్ఆర్, బీఆర్ఐఎల్, బీఆర్ఐజీ పేర్లతో ఇంజినీరింగ్, ఫార్మా కాలేజీలు ఒకే చోట ఉన్నాయి. ప్రస్తుతం ఈ కాలేజీలను ఎమ్మెల్యే కొడుకు దుర్గప్రసాద్రెడ్డి నిర్వహిస్తున్నాడు. ఈ మూడు కాలేజీలు పక్క పక్కనే ఉండడంతో కాలేజీలలో విద్యార్థుల నుంచి వసూలైన వివిధ రకాలై ఫీజులకు సంబంధించిన నగదు రూ. 1.07 లక్షలు బీఆర్ఐజీ(బ్రిలియంట్ గ్రూప్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ సొసైటీ) అడ్మినిస్ట్రేషన్ గదిలో భద్ర పరిచారు. కాలేజీ నిర్వాహకుడైన దుర్గాప్రసాద్రెడ్డి అనారోగ్యంతో నాలుగు రోజుల నుంచి కాలేజీకి రాకపోవడంతో విద్యార్థుల నుంచి జమ అయిన నగదును నాలుగు రోజులుగా బ్యాంకులో డిపాజిట్ చేయలేదు.

## సమాచార హక్కు చట్టం- ప్రజల హక్కుల పరిరక్షణకు శక్తివంతమైన సాధనం

వి. పాటిల్, అదనపు జిల్లా కలెక్టర్ డి వేణుగోపాల్ లు పాల్గొని మాట్లాడుతూ సమాచార హక్కు చట్టం ప్రజలకు శక్తినిచ్చే చట్టం అని అన్నారు. ఇది ప్రభుత్వ పారదర్శకతను పెంపొందించి, అధికార యంత్రాంగంలో జవాబుదారీతనాన్ని నెలకొల్పుతోందని తెలిపారు . ప్రజలు కోరిన సమాచారం సకాలంలో అందించడం ద్వారా పరిపాలనా విశ్వసనీయత మరింతగా పెరుగుతుందని ,ప్రతి శాఖ అధికారులు ఈ చట్టాన్ని సమర్థవంతంగా అమలు చేస్తూ ప్రజలకు సేవ చేయాలన్నారు, అన్ని శాఖల అధికారులు తమ శాఖల వారీగా నిర్వహిస్తున్న కార్యకలాపాలు, సేవలు, నిర్ణయాలు, సంబంధించిన సమగ్ర సమాచారాన్ని ఆన్లైన్లో జిల్లా అధికారిక వెబ్ సైట్ నందు పొందుపరిచే విధంగా తగిన చర్యలు చేపట్టాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ప్రజలు సమాచారం కోసం దరఖాస్తు చేసుకునే ముందు, వారు కోరిన సమాచారం ఇప్పటికే అందుబాటులో ఉండేలా వ్యవస్థను బలోపేతం చేయాలన్నారు , ప్రతి కార్యాలయంలో పీఐఓ, ఎపీఐఓ, అప్పీలేట్ అథారిటీ నియమించి, ఆర్టీఐ దరఖాస్తులను నిర్ణీత గడువులో పరిష్కరించాలని, ప్రజల దరఖాస్తులపై సానుకూల దృక్పథంతో స్పందిస్తూ అవసరమైన మార్గదర్శకతతో సహా పూర్తి సమాచారం అందించాలని, సమాచారాన్ని నిరాకరించినప్పుడు దానికి గల కారణాలను స్పష్టంగా తెలియజేయాలి అని సూచించారు.

# బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అమలు కోసం పార్లమెంటులో చట్టం చేయాలి



**క్రైమ్ మిర్రర్ వలిగొండ:** బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అమలుకు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన జీవో 9 పై హైకోర్టు స్టే విధించడం వెనక బిజెపి,ఆర్ఎస్ఎస్ ల కుట్ర దాగి ఉందని వెంటనే పార్లమెంట్లో 42 శాతం రిజర్వేషన్ల అమలుకు చట్టం చేయాలని డిమాండ్ చేస్తూ వలిగొండ లో బీసీ సంఘం ఆధ్వర్యంలో రాస్తారోకో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ మరియు సిపిఎం,సిపిఐబీఎస్పీ,టిడిపి పార్టీలు మద్దతుగా పాల్గొన్నాయి. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం గత ఆరు నెలల క్రితం అసెంబ్లీలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అమలుకు ఆర్డినెన్స్ తీసుకొచ్చి అన్ని పార్టీల మద్దతుతో పార్లమెంటు మరియు గవర్నర్ ఆమోదానికి పంపించిన కేంద్ర బిజెపి ప్రభుత్వం మరియు కేంద్ర ప్రభుత్వానికి ఏజెంట్ గా వ్యవహరిస్తున్న గవర్నర్ బిల్లుపై సంతకం చేయకుండా బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను స్థానిక సంస్థల్లో అమలు చేయకుండా అడ్డుకోవడం జరిగిందని ఈ విషయాన్ని మొత్తం సమాజం అర్థం చేసుకోవాలన్నారు, ఒకవైపు బిజెపి అసెంబ్లీలో బీసీల బిల్లుకు మద్దతునిస్తూనే మరోవైపున ఆర్ఎస్ఎస్ కనుసనల్లో కొనసాగుతున్న కేంద్ర అధికార బిజెపి ప్రభుత్వం బిసి బిల్లుకు ఆమోదం లభించకుండా పార్లమెంట్లో చట్టం చేయకుండా కుట్రపూర్తంగా వ్యవహరిస్తుందన్నారు, బిజెపి ద్వంద వైఖరిని బీసీ ప్రజలు అర్థం చేసుకోవాలని పిలుపునిచ్చారు. కేంద్ర ప్రభుత్వంలో మంత్రులుగా ఉన్న ఇద్దరు తెలంగాణ బిజెపి ఎంపీలతో పాటు మొత్తం ఎనిమిది మంది ఎంపీలు బీసీ 42 శాతం బిల్లుపై పార్లమెంట్లో కనీసం మాట్లాడకుండా వ్యవహరించడం సిగ్గుచేటని అన్నారు. కేంద్ర ప్రభుత్వంపై బిజెపి ఎంపీలు కాంగ్రెస్ 8 మంది ఎంపీలతో కలిసి పార్లమెంట్లో ఆందోళన చేయాలని కేంద్ర ప్రభుత్వం మెడలు వంచి బీసీ బిల్లుకు ఆమోదం తీసుకొచ్చే చర్యలను చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ పోరాటాన్ని గ్రామ గ్రామాన విస్తరింప చేయాలని బీసీ ప్రజలందరినీ ఐక్యం చేసి 42 శాతం రిజర్వేషన్ల చట్టబద్ధత కోసం మరో పోరాటాలకు సిద్ధం కావాలనిపిలుపునిచ్చారు ఈ కార్యక్రమానికి బీసీ సంఘం మండల అధ్యక్షులు సాయిని యాదగిరి అధ్యక్షత వహించగా,కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు పాశం సత్తిరెడ్డి,సిపిఎం మండల కార్యదర్శి సిర్పంగి స్వామి, సిపిఐ మండల సహాయ కార్యదర్శి ఎల్లంకి మహేష్,బిఎస్.పి జిల్లా నాయకులు గుండు కృష్ణ గౌడ్, తెలుగుదేశం మండల అధ్యక్షులు గంగాపురం శ్రీనివాస్,కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు కంకలకిష్టయ్య,మండల నాయకులు చెరుకు శివయ్య,చిలుగురి సత్తిరెడ్డి,బత్తిని సహదేవ్,కాసుల వెంకన్న,మాల మహానాడు జిల్లా నాయకులు రాపోలు పవన్ కుమార్ ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు దుబ్బ దానయ్య,పల్లెర్ల రామచందర్,గర్దాసు నరసింహ,ఉద్యమకారుల సంఘం రాష్ట్ర నాయకులు శీలం స్వామి,బత్తిని రవీందర్,పలు బీసీ సంఘాల నాయకులు బత్తినిలింగయ్య,కొండూరు భాస్కర్,కాసుల పెద్దులు,బొడిగె బ్రహ్మయ్య, లింగస్వామి,బత్తిని నగేష్,గంగాపురం బుచ్చిబాబు ,గర్దాసు మనోహర్,సుద్దాల సాయికుమా ర్,కొండూరుసత్తయ్య, తదితరులు పాల్గొన్నారు.

# 11న అంగరంగవైభవంగా రాయదుర్గం లో మల్కంచెరువు కట్ట మైసమ్మ విగ్రహ ప్రతిష్ట

**శేరిలింగంపల్లి క్రైమ్ మిర్రర్ :**శేరిలింగంపల్లి నియోజకవర్గం, గచ్చిబౌలి డివిజన్ రాయదుర్గంలోని మల్కం చెరువు కట్ట మైసమ్మ విగ్రహ ప్రతిష్ట 09వ తేదీ గురువారం నుండి11వ తేదీ శనివారం రోజు వరకు అంగరంగ వైభవంగా పూజలు జరుగుతాయి. అమ్మవారి విగ్రహ ప్రతిష్ట వేద శాస్త్ర పండితులచే అంగరంగ వైభవం గా నిర్వహిస్తారని గ్రామస్తులు తెలిపారు. కావున గ్రామస్తులు, పెద్దలు, చిన్నలు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి విగ్రహ ప్రతిష్ట మహోత్సవంలో పాల్గొని తీర్థ ప్రసాదాలను స్వీకరించి అమ్మవారి కృపా కటాక్షాలకు పాత్రులై ఆయురారోగ్యాలతో, సుఖ సంతోషాలతో వుండేలా అమ్మవారి ఆశీస్సులు పొందే అదృష్టం నోచుకోగలరని రాయదుర్గం బస్తీ ప్రజలు కోరుతున్నారు. అలాగే అమ్మ వారి ఆలయ నిర్మాణం కోసం కృషి చేసిన ఆర్డీవో, కలెక్టర్, ఎం ఆర్. ఓ పోలీసు ఉన్నత అధికారులు, సిబ్బంది కి ఈ సందర్భంగా రాయదుర్గం ప్రజలు ధన్యవాదాలు తెలిపారు. రాయదుర్గం నందు నూతనంగా నిర్మితమైన దేవాలయంలో, 10-10-2025 శుక్రవారం ఉదయం 6 గం.ల సాయంత్రం పూజా శయ్యాది వాసం, హారతి, మంత్రపుష్పం, తీర్థప్రసాద వితరణ జరుగును. స్వస్తిశ్రీ విశ్వావసు నామ సంవత్సర, దక్షిణాయము, శిరదృతువు ఆశ్వయుజ బహుళ పంచమి శనివారం రోహిణి నక్షత్రయుక్త వృచ్చిక లగ్నమందు 11-10-2025 ఉ. 9.05 ని.లకు శ్రీశ్రీశ్రీ కట్టమైసమ్మ విగ్రహ ప్రతిష్ట జరుపబడును ఈ దైవ



కార్యక్రమం నందు భక్తులందరూ అధిక సంఖ్యలో విచ్చేసి అమ్మవారి అనుగ్రహానికి పాత్రులు కాగలరు అని రాయదుర్గం వాస్తవ్యులు తెలిపారు. శనివారం. ఉదయం 6 గంటలకు గణపతి పూజ,మండప పూజ, హెూమంశ్రీశ్రీశ్రీ కట్టమైసమ్మ అమ్మవారి విగ్రహ ప్రతిష్టాపనం అభిషేకం,హారతి,అర్చన,నివేదన,మంత్రపుష్పం పూర్ణాహుతి హెూమం,తీర్థప్రసాద వితరన 4 గంటలకు బోనాల కార్యక్రమం జరుగుతుంది. గణపతి పూజ, మండప పూజ, హెూమం, ద్విధివాసం, హెూమం, పుష్పాదివాసం హెూమం ఫలాదివాసం హెూమం, హారతి తీర్థప్రసాద వితరణ లో భక్త మహాశయులు పాల్గొనీ విజయవంతం చేయవలసింది గా రాయదుర్గం వాస్తవ్యులు ఈ సందర్భంగా తెలిపారు.

# ఫిర్యాదు చేస్తే గాని పట్టించుకోరా..

**మాదాపూర్ క్రైమ్ మిర్రర్ :** మాదాపూర్ డివిజన్ పరిధిలో గుట్టల బేగంపేట్ లో గత మూడు రోజుల నుండి డ్రైనేజీ నిండి పొంగిపొర్లుతున్న పట్టించుకున్న నాధుడే లేరని శ్రీనివాస్ గౌడ్ స్థానికులు దృష్టికి తెచ్చారు, శుక్రవారం నాడు సమస్య స్థలానికి చేరుకొని అక్కడ ఉన్నటువంటి సమస్యను సంబంధిత అధికారులకు, తెలియజేసిన బీఆర్ఎస్ పార్టీ మాదాపూర్ డివిజన్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్ సమస్యను అధికారుల దృష్టికి తీసుకెళ్లి , సమస్యను పరిష్కరించేందుకు చర్యలు తీసుకోమని కోరడం జరిగింది. స్పందించిన అధికారులు కొద్ది సమయం లోనే, చర్యలు చేపట్టి, పరిష్కరించి నందుకు అధికారులకు శ్రీనివాస్ గౌడ్ కృతజ్ఞతలు తెలియజేశారు.






# వ్యవసాయ అధికారి వర్షిత డిఎస్పీ ఉద్యోగానికి ఎంపిక

**అభినందనలు తెలిపిన మాజీ ఆదర్శ రైతులు**

**సంస్థాన్ నారా౼ణపురం అక్టోబర్ 10(క్రైమ్ మిర్రర్):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండలం వ్యవసాయ అధికారి వర్షిత గత సంవత్సరంలో నియమితులైన విధులు నిర్వహిస్తూ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన గ్రూప్ 1 కి ఎంపికై ప్రభుత్వం నుండి డి.ఎస్.పి ఉద్యోగ నియామక పత్రం అందుకున్నారు. పట్టుదలతో సాధించలేనిది ఏమీ లేదు అని నారాయణపురం వ్యవసాయ అధికారి వర్షిత నిరూపించారు. ఈ సందర్భంగా గ్రామ రైతులు హర్షం వ్యక్తం చేస్తూ శుక్రవారం వ్యవసాయ అధికారి కార్యాలయంలో హర్షిత ని మాజీ ఆదర్శ రైతులు పల్లె మల్ల రెడ్డి , రాచకొండ రమేష్, యువజన కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శి ఉప్పల నాగరాజు, శాలువాతో సన్మానం చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండల కేంద్రంలో వ్యవసాయ అధికారిగా వర్షిత చేసిన సేవలు మరువలేని వాని ఈ సందర్భంగా వారు గుర్తు చేసుకున్నారు. మునుముందు ఇంకా పై స్థాయికి ఎదగాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నామని వారు తెలిపారు.

# బీసీల ఆత్మగౌరారం దెబ్బతీయడం సబబు కాదు..!

**- బిఆర్ఎస్ సీనియర్ నాయకులు మామిడి యాదయ్య గౌడ్.**



**కేశంపేట,(క్రైమ్ మిర్రర్):** వెనుకబడిన తరగతులకు చెందిన వారి ఆత్మగౌరవం దెబ్బతీసేలా కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవహరించిన తీరు సబబు కాదని బిఆర్ఎస్ సీనియర్ నాయకులు మామిడి యాదయ్య గౌడ్ అన్నారు. శుక్రవారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీలకు 42% రిజర్వేషన్ ప్రకటించిన కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల నోటిఫికేషన్ పై హైకోర్టు స్టే విధించడం బీసీలకు తీవ్ర నిరాశను కలిగించిందన్నారు. రాజ్యాంగ సవరణ జరగకుండా బీసీలకు రాజకీయ రిజర్వేషన్లు సాధ్యం కావని తెలి సినా రాష్ట్ర ప్రభుత్వం దానిపై దృష్టి పెట్టకుం డా జీవో 9ని ఇచ్చి అన్యాయం చేసిందని. 42 శాతం రిజర్వేషన్లు అమలు సాధ్యం కాదని తెలిసినా కామారెడ్డి బీసీ డిక్లరేషన్ విడుదల చేసి బీసీలను కాంగ్రెస్ ప్రభుత్వం మరోసారి మోసగించిందన్నారు. పార్టీలు ఎన్నికల ముందు బీసీలకు వాగ్దానాలు ఇచ్చి బీసీల నుంచి రాజ్యాధికారం చేపట్టి బీసీలనే నట్టేట ముంచడం ఎంతవరకు సమంజసం అన్నారు. ఆయా పార్టీలు బీసీల హక్కులను రాజకీయ ప్రయోజనాలకే వాడుకుంటున్నారని మండిపడ్డారు. రిజర్వేషన్లపై బీసీ బిడ్డలు అందరూ తిరగబడాల్సిన సమయం ఆసన్నమైందని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ఎల్ కుమార్ గౌడ్ పాల్గొన్నారు.

# గ్రామపంచాయతీ కార్యదర్శి పై తప్పుడు ఆరోపణలు సరికాదు.



**పరిగి (క్రైమ్ మిర్రర్):** దోమ మండల పరిధిలోని రాకొండా గ్రామపంచాయతీ కార్యదర్శిగా విధులు నిర్వహిస్తున్న రవికుమార్ పైన రెండు రోజుల క్రితం ఎంపీడీవో కు ఫిర్యాదు చేసిన ఆరోపణలపై అధికార పార్టీకి మద్దతు చేస్తున్నారని చేసిన ఆరోపణలు తప్పుడుగా చేశారని శుక్రవారం ఎంపీడీవోకు రాకొండ మాజీ సర్పంచ్ చాపల వెంకటయ్య గ్రామ ప్రజలు కలిసి ఎంపీడీవోకు మెమోరాండం ఇవ్వడం జరిగింది. గ్రామపంచాయతీ నిధుల నుంచి డబ్బును డ్రా చేసి ఇవ్వనందున కార్యదర్శి పైన తప్పుడు నింద వేశారు అని అన్నారు. గతంలో గ్రామపంచాయతీకి ప్రభుత్వం నుంచి ఎంత నిధులు వచ్చాయి నిధులను ఏ పనికి వాడుకున్నారు ఏ పనికి ఎంత వాడుకున్నారు ఒక ఎంబి ఒక పనికి మాత్రమే వర్తిస్తుంది. కానీ కార్యదర్శి పైన తప్పుడు నింద వేసి డబ్బు ఇవ్వనందుకు కార్యదర్శిని బెదిరింపులకు గురి చేయడం జరిగింది అని అన్నారు. గ్రామపంచాయతీ నిధులను దుర్వినియోగం కాకుండా ఎంపీడీవోకు ఇందిరమ్మ గ్రామ కమిటీ సభ్యులు గ్రామ ప్రజలు ఎంపీడీవోకు మెమోరడం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ చాపల వెంకటయ్య, చాపల లక్ష్మయ్య, మాజీ ఉప కొత్త జంగయ్య,చాపల శ్రీనివాస్ కొత్త చంద్రయ్య,బండి వెంకటయ్య, కొత్త అంజిలయ్య, బండి శ్రీనివాస్, మజ్జిగ మహేష్, కావలి లక్ష్మయ్య గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# కల్వకుర్తి సత్యసాయి మందిర్ ప్రారంభోత్సవంలో పాల్గొన్న ప్రముఖులు



**క్రైమ్ మిర్రర్, కల్వకుర్తి:** కల్వకుర్తి పట్టణంలోని సత్యసాయి సేవా సంస్థ వారి ఆధ్వర్యంలో భగవాన్ శ్రీ సత్యసాయి నూతన ఆలయం, మందిరం ప్రారంభోత్సవ కార్యక్రమంలో శుక్రవారం మాజీ మంత్రివర్యులు నిరంజన్ రెడ్డి, మాజీ శాసనసభ సభ్యులు జైపాల్ యాదవ్, మాజీ మున్సిపల్ చైర్మన్ సత్యం, ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సత్యసాయి సేవా ట్రస్ట్ వారు స్వచ్ఛందంగా ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహించడం పట్ల ప్రశంసలు కురిపించారు. ముమ్ముందు కూడా సత్యసాయి సేవ ట్రస్టు వారు ఎన్నో సేవా కార్యక్రమాలు చేయాలని ఈ సందర్భంగా వారు తెలిపారు. అనంతరం సత్యసాయి ఆలయంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక పూజ కార్యక్రమాలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ రాచోటి శ్రీశైలం, మాజీ మార్కెట్ చైర్మన్ విజయ్ గౌడ్, మాజీ జడ్పిటిసి నరసింహా, దారమోని గణేష్, సుశీల, వహీద్, శేఖర గౌడ్, శ్రీనివాసులు, రవి, జ్యోతయ్య, వెంకటయ్య, దేవయ్య, కృష్ణ, ఖాజా, మాజీ సర్పంచులు, మాజీ ఎంపిటిసిలు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు క్రీడాస్ఫూర్తిని పెంపొందించుకోవాలి






**బాలసాని సన్యాసయ్య మెమోరియల్ రాష్ట్రస్థాయి టేబుల్ టెన్నిస్ టోర్నీ ప్రారంభోత్సవంలో ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి**

**ఖమ్మం (క్రైమ్ మిర్రర్ ప్రతినిధి):** నిర్వాహకులైన మాజీ ఎమ్మెల్సీ బాలసానికి అభినందన కాసేపు టేబుల్ టెన్నిస్ ఆడి.. క్రీడాకారుల్లో ఉత్సాహం నింపిన రామసహాయం ఖమ్మం నేటి విద్యార్థులు క్రీడా స్ఫూర్తిని మరింతగా పెంపొందించుకోవాలని ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి పిలుపునిచ్చారు. నగరంలోని సర్దార్ పటేల్ ఇండోర్ స్టేడియంలో బాలసాని సన్యాసయ్య మెమోరియల్ తెలంగాణ రాష్ట్ర స్థాయి టేబుల్ టెన్నిస్ టోర్నమెంట్ ను మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ తో కలిసి శుక్రవారం ప్రారంభించారు. క్రీడాకారులతో కలిసి కాసేపు టేబుల్ టెన్నిస్ ఆడి.. వారిలో ఉత్సాహం నింపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఎంపీ రఘురాం రెడ్డి మాట్లాడుతూ..పాఠశాల స్థాయి నుంచే నచ్చిన క్రీడలో సాధన చేస్తే బంగారు భవిష్యత్తు ఉంటుందని అన్నారు. ఇందుకు రాష్ట్ర ప్రభుత్వం నుంచి పూర్తి సహకారం ఎల్లప్పుడూ లభిస్తుందని, ప్రపంచంతో పోటీపడేలా నూతన క్రీడా విధానం అమలు చేస్తున్నట్లు చెప్పారు. గెలుపోటములను పట్టించుకోవద్దని.. ఆత్మవిశ్వాసంతో, క్రీడా స్ఫూర్తితో ముందుకు సాగాలని సూచించారు. ఇంత చక్కటి టోర్నీని ఏర్పాటు చేసిన మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ ను ఎంపీ అభినందించారు. అసోసియేషన్ బాధ్యులకు జ్ఞాపికలను ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో డీవైఎస్ఓ సునీల్ రెడ్డి, టేబుల్ టెన్నిస్ అసోసియేషన్ అధ్యక్షులు బాలసాని విజయ్ కుమార్, కార్యదర్శి వీఎస్ఎస్ మూర్తి, డాక్టర్ రవి మారుతి, కాంగ్రెస్ జిల్లా నాయకులు కొప్పుల చంద్రశేఖర్, కార్పొరేటర్ మిక్కిలినేని మంజుల నరేంద్ర, టీపీసి సభ్యులు ఉమ్మినేని కృష్ణ, ఇమామ్ భాయ్, నాయకులు స్ఫూర్తి ఓం రాధాకృష్ణ, చల్లా రామకృష్ణారెడ్డి, మొగిలిచర్ల సైదులు, విప్లవ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# కన్నాల రైల్వే గేట్ మూసివేతతో ప్రజలకు ఇబ్బందులు

**స్థానిక నాయకుల సేవా కార్యక్రమం ప్రశంసనీయం**

**పెద్దపల్లి జిల్లా క్రైమ్.మిర్రర్ అక్టోబర్ 10 న్యూస్ :** పెద్దపల్లి జిల్లా పాలకుర్తి మండలం కన్నాల గ్రామానికి చెందిన రైల్వే గేట్ నెం.46/ఎ ను మరమ్మత్తుల నిమిత్తం అక్టోబర్ 8 నుంచి 13 వరకు మూసివేయడంతో స్థానిక ప్రజలు, విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ గేటు కన్నాల కాకుండా చుట్టుపక్కల 20 గ్రామాలకు, గోదావరిఖని వరకు ప్రధాన మార్గంగా ఉపయోగపడుతుంది. మార్గం మూసివేయడంతో ప్రజలు పొడవు దారి తిరిగి వెళ్లాల్సిన పరిస్థితి నెలకొంది. ప్రజల సౌకర్యార్థం యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి (మాజీ), కన్నాల పీఏసీఎస్ డైరెక్టర్ తొగరి తిరుపతి మరియు మండల కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ అరుకాల సతీష్ స్వయంగా ముందుకు వచ్చి అందుగులపల్లి గేట్ రోడ్డు నుండి కన్నాల వరకు ట్రాక్టర్ సాయంతో తాత్కాలిక రోడ్డు రిపేర్ పనులు చేపట్టారు. వారి ఈ సేవా కార్యక్రమం గ్రామ ప్రజల నుండి అభినందనలు పొందింది.







# రమేష్ కన్నా శబరిమల మహా పాదయాత్ర

**18 సార్లు మహా సంకల్ప దీక్షలో భాగంగా ఆరవ సారి యాత్ర**

**మందమర్రి టౌన్ అక్టోబర్ 10 క్రైమ్ మిర్రర్:** 18 సార్లు మహా పాదయాత్ర సంకల్పంతో మాల ధరించిన మొదటి సారి నుండి పాదయాత్రగా బయలుదేరుతున్నటువంటి చంద్రగిరి రమేష్ కన్నా గురు స్వామి ఆరవసారి శ్రీ విజయ గణపతి దేవాలయం రామకృష్ణాపూర్ నందు మాల ధరించి కరీంనగర్ నాగరాజు గురు స్వామి ఆధ్వర్యంలో సుమారు 150 మంది స్వాములతో ఈనెల 12వ తేదీ ఆదివారం మహాపాదయాత్రగా బయలుదేరి నవంబర్ నెల 26వ తేదీన సుమారు 1600 కిలోమీటర్లు పాదయాత్ర చేస్తూ సన్నిధానం చేరుకొని స్వామివారి అభిషేకంలో పాల్గొని యాత్రను ముగించనున్నారు. ఈసందర్భంగా రమేష్ కన్నా మాట్లాడుతూ నా ఊరి ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని సర్వతో ముఖాభివృద్ధి చెంది అందరూ సుభిక్షంగా ఉండాలని కోరుకుంటూ,లోక కళ్యాణార్థమే ఈ మహా సంకల్ప యాత్ర చేస్తున్నానని అన్నారు. కృష్ణమూర్తి గురుస్వామి మాట్లాడుతూ మహాసంకల్పంతో మహాపాదయాత్రకు బయలుదేరుతున్న కన్నా గురుస్వామికి ఆ హరిహరసుతుడు అయ్యప్ప స్వామి కరుణాకటాక్షాలు వెను వెంటనే ఉంటూ పాదయాత్ర విజయవంతం చేసుకుని తిరిగి రావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి ఉప్పలయ్య గురుస్వామి,కాసర్ల కుమారస్వామి,శ్రీధర్ రెడ్డి,కనుకుంట్ల వెంకన్న,కనుకుంట్ల శ్రీనివాస్ గురు స్వామి,లంక రామస్వామి గురు స్వామి,వేముల హరిప్రసాద్,ప్రభాకర్,నరెడ్ల వెంకన్న తదితరులు పాల్గొన్నారు.



# బీసీలను దగా చేసిన మోసకారి కాంగ్రెస్ ప్రభుత్వం..!

- కమాన్ పూర్ క్రాస్ రోడ్డు వద్ద బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ధర్నా
- కమాన్ పూర్ మండల కేంద్రంలో అంబేద్కర్ విగ్రహం ముందు బిజెపి నాయకుల రాస్తారోకో

**పెద్దపల్లి జిల్లా క్రైమ్ మిర్రర్ అక్టోబర్ 10:** బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అవకాశం స్థానిక సంస్థల ఎన్నికల్లో కల్పిస్తామంటూ ప్రగల్బాల్ పలికిన కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం దగా చేసిందని ఇలాంటి మోసపూరిత కాంగ్రెస్ పార్టీని బీసీ ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని పెద్దపెల్లి జిల్లా బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు నల్లవెల్లి శంకర్ తీవ్రంగా ఆరోపించారు. పెద్దపల్లి - మంథని ప్రధాన రహదారిపై కమాన్ పూర్ క్రాస్ రోడ్ వద్ద శుక్రవారం బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ధర్నా - రాస్తారోకో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం చెల్లని 9 జీవో ను జారీ చేసి బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో 42% రిజర్వేషన్ కల్పిస్తున్నట్లు మోసపూరిత హామీలను ఇచ్చి నట్టేట ముంచిందన్నారు. బీసీ లకు 42% రిజర్వేషన్ పై కోర్టు "స్టే " ఇవ్వడం నూటికి నూరు వాళ్ళ ఇది తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యమే కారణమన్నారు. ఇందుకు పూర్తి బాధ్యత తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వమే వహించాలని డిమాండ్ చేశారు. ఆచరణ సాధ్యం కాని హామీలను ఎన్నికలకు ముందు ఇచ్చి ప్రజలను మభ్యపెట్టి అధికారం చేజిక్కాకా దాటవేత ధోరణితో వివరిస్తుందని ఆరోపించారు. రాబోయే కాలంలో కాంగ్రెస్ పార్టీకి ప్రజలు ఏ ఎన్నికలు జరిగినా కర్రు కాల్చి వాత పెడతారని హెచ్చరించారు. బీసీ సంక్షేమ సంఘం మంథని నియోజకవర్గ అధ్యక్షులు తోట రాజకుమార్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల కన్వీనర్ తాటికొండ శంకర్, యూత్ అధ్యక్షులు బొమ్మగాని అనిల్ గౌడ్, బీసీ నాయకులురాచకొండ రవి, ఆకుల గట్టయ్య, కొండ వెంకటేష్, పల్లె నారాయణ, పూలు దాసరి సాయికుమార్, జాబు సతీష్, చిందం తిరుపతి, పెండ్లి నారాయణ, ఇజ్జగిరి సాకేత్,బొల్లపెల్లి శంకర్ గౌడ్, గసిగంటి అజయ్,ఎలాబోయిన రామ్మూర్తి, చొప్పరి శ్రీనివాస్ లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## హైదరాబాద్‌లో రూ. కోటి విలువైన డ్రగ్స్ సీజ్..

హైదరాబాద్ నగరంలో డ్రగ్స్ దందా విచ్చలవిడిగా కొనసాగుతోంది. నిన్న జీడిమెట్ల పరిధిలోని సుచిత్రా క్రాస్ రోడ్స్‌లో రూ. 10 కోట్ల విలువైన డ్రగ్స్‌ను సీజ్ చేసిన ఘటన మరువక ముందే.. తాజాగా మరో డ్రగ్ రాకెట్ గుట్టురట్టు అయింది. మల్కాజ్‌గిరి ఎస్‌వోటీ, కీసర పోలీసులు సంయుక్తంగా దాడులు నిర్వహించి రూ. కోటి విలువైన డ్రగ్స్‌ను స్వాధీనం చేసుకున్నారు. ఏడు కిలోల ఓపియం, 2 కిలోల పాపిస్ట్రా అనే డ్రగ్స్‌ను సీజ్ చేసినట్లు పోలీసులు పేర్కొన్నారు. ఈ డ్రగ్స్ దందా అంతర్ రాష్ట్ర సభ్యులు కొనసాగిస్తున్నట్లు పోలీసుల విచారణలో తేలింది. రాజస్థాన్‌కు చెందిన లోకేశ్ బరేత్(26) హోటల్ మేనేజ్‌మెంట్‌లో డిగ్రీ పూర్తి చేశాడు. ఎలాంటి ఉద్యోగం లభించకపోవడంతో డ్రగ్స్ దందాను ఎంచుకున్నాడు. జగదీశ్ గుజ్జర్ అనే మరో యువకుడు లోకేశ్‌తో కలిసి ఈ డ్రగ్స్ విక్రయాలు జరుపుతున్నట్లు తేలింది.

# బీసీ ద్రోహి రేవంత్ రెడ్డి

- చట్టంతో చెలగాటం బీసీలకు తీరని మోసం
- బిజెపి జిల్లా అధికార ప్రతినిధి మరిపెల్లి సత్యమ్.



**క్రైమ్ మిర్రర్ పెగడపెల్లి:** బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని బీసీల ఓట్లు వేయించుకొని ముఖ్యమంత్రి అయిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం చట్టంతో చెలగాటమాడి బీసీలకు తీరని మోసం చేసిందని బీసీల ద్రోహిగా రేవంత్ రెడ్డి మిగిలిపోయారని బిజెపి జిల్లా అధికార ప్రతినిధి మరిపెల్లి సత్యమ్ విమర్శించారు. జీవో నెంబర్ 9పై హైకోర్టు స్టే విధించడంతో బిజెపి కుట్ర దాగి ఉందని ఆరోపించడం సిగ్గుమాలిన చర్య అని అన్నారు. ముఖ్యమంత్రికి బీసీలపై ప్రేమ లేదని అందుకే 56% ఉన్న బీసీలకు రెండు మంత్రి పదవులు మాత్రమే ఇచ్చారని అన్నారు. కానీ ఎన్నికల్లో గెలిస్తే బీసీని ముఖ్యమంత్రిని చేస్తామని బిజెపి ప్రకటించిన విషయం సీఎం గుర్తుంచుకోవాలని అన్నారు. జీవో నెంబర్ 9 ఉత్తర్వులు వచ్చిన రోజే తెలంగాణ కాంగ్రెస్ శ్రేణులు పాలాభిషేకాలు చేసుకొని తెలంగాణ బీసీలను ఆశల పల్లకిలో ఊరేగించి ఇప్పుడు ఊసురు మనిపించారని ఎద్దేవా చేశారు. బీసీలకు పరిపాలన చేతకాదని వారికి నాయకత్వ లక్షణాలు లేవని పాలించడానికి రెడ్లు లేదా వెలమలు మాత్రమే అర్హులని వందల ఏళ్లుగా రెడ్ల ఏలుబడిలోనే బీసీలు ఉన్నారని గతంలో బీసీలను అవమాన పరిచిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇప్పుడు 42 శాతం అంటూ మరోసారి మోసం చేసి అవమానించారని అన్నారు. జీఓ నెంబర్ 9 పై హైకోర్టు స్టే ఇవ్వడంతో కాంగ్రెస్ మంత్రులు నాయకులు బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు రాజ్యాంగబద్ధంగా ఆమోదం పొందాలకనే ఎన్నికలు అని మరి కొందరు పార్టీ పరంగా 42% ఇస్తామని మరికొందరు నాయకులు చేస్తున్న వ్యాఖ్యలు తెలంగాణ ప్రజలను అయోమయంలో పడవేశాయని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డాక ఆరు గ్యారంటీల అమలు విషయంలో విఫలం అయినందున ఎన్నికలకు వెళితే ఓటమి చెందుతామనే భయంతో కొర్రీలు పెడుతున్నారని అన్నారు. 42 శాతం బీసీలకు రిజర్వేషన్లు ఇచ్చే జీవో నెంబర్ 9 పైన హైకోర్టుకు వెళ్ళింది రెడ్డి సామాజిక వర్గానికి చెందిన కాంగ్రెస్ నాయకుడు అని దీనికి బిజెపిని నిందించడం సూర్యుడు పై ఉమ్ము వేయడం లాంటిదేనని అన్నారు.






# నక్షబాట కబ్జాయత్నం.

- గ్రామస్తుల ఆరోపణ.

**కేశంపేట,(క్రైమ్ మిర్రర్):** ఎన్నో సంవత్సరాలుగా ఉన్నటువంటి నక్ష బాటను రియాల్టర్లు కబ్జాకు యత్నిస్తున్నారని ప్రజలు వాపోతున్నారు. వేములనర్వ గ్రామంలో రెవెన్యూ రికార్డు ప్రకారంగా సర్వే నెంబర్లు 274, 284, 285 పొలాల్లో నుంచి నక్షబాట ఉన్నది. అయితే కొంతమంది రియాల్టర్లు రైతుల దగ్గర నుంచి ఆ భూములను కొనుగోలు చేసి చుట్టుపక్కల్లో ఉన్న భూములు కూడా కొనుగోలు చేశారు. సర్వేనెంబర్ 274,284 భూమిలో నుంచి ఉన్న నక్ష బాటను కబ్జా చేసి చదును చేస్తున్నారని పూర్వంలో ఈ నక్షబాట కేశంపేట,షాద్ నగర్ 33 ఫీట్ల రహదారిగా ఉండేదని, ఆ రహదారి గుండా ప్రయాణాలు కొనసాగించే వారని ఆరోపించారు. అదే భూమిలలో చిన్నపాటి చెరువు కుంట ఉండేదని ఆ కుంట కట్టను కూడా ధ్వంసం చేశారన్నారు. ఎలాంటి అనుమతులు లేకుండా మట్టిని త్రవ్వి భూమిలో పోసి చదును చేస్తున్నారన్నారు. కోమటి చెరువు కుంట నుండి అలుగు పారితే అదే భూముల గుండా వర్షపు నీరు పోమాలపల్లి కొండారెడ్డిపల్లి పెద్ద చెరువులోకి వస్తాయన్నారు. ఇలా ఇష్టం వచ్చినట్టు రియాల్టర్లు చిన్న కుంటలను కాలువలను చదును చేసుకుంటూ పోతే భవిష్యత్ తరాలకు ప్రశ్నార్థకంగానే మిగులుతుందన్నారు.

# బీసీల రాజ్యాధికారం కోసం సత్తా చూపిస్తాం

- నోటికాడి ముద్ద లాక్కొని బీసీలకు తీరని అన్యాయం
- హైకోర్టు తీర్పుకు వ్యతిరేకంగా బీసీ సంఘాల నిరసన
- జాతీయ బీసీ సంఘం అధ్యక్షుడు నీరటి రాజకుమార్



**క్రైమ్ మిర్రర్ పెగడపల్లి:** జగిత్యాల జిల్లా పెగడపల్లి మండల జాతీయ బీసీ సంక్షేమసంఘం అధ్యక్షుడు నీరటి రాజ్ కమార్ ఆధ్వర్యంలో పెగడపల్లి మండల కేంద్రంలో అంబేద్కర్ కూడలి వద్ద పెద్ద ఎత్తున బీసీ సంఘాల ప్రజలు పాల్గొని నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. పలువురు నాయకులు మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించేలా జారీ చేసిన జీవో 9 పై హైకోర్టు స్టే విధించడం పట్ల బీసీ సంఘాల నాయకులు నిరసన వ్యక్తం చేస్తూ తీవ్రంగా ఖండించారు. రాబోయే కాలంలో బీసీల రాజ్యాధికారం కోసం బీసీలంతా ఏకమై ముకుమ్మడిగా బీసీ రిజర్వేషన్ల ప్రక్రియ ముందుకు సాగేందుకు ఒత్తిడి తీసుకురావాలని ప్రతి ఒక్కరూ ముందుకు సాగి త్వరలో బీసీల సత్తా ఏంటో చూపిస్తామని పలువురు నాయకులు ధీమా వ్యక్తం చేశారు.ముఖ్యంగా ఏదైతే ఇప్పటివరకు బీసీలకు రావలసిన జనాభా ప్రాతిపదికన బీసీలకు రిజర్వేషన్లు కల్పించే ప్రక్రియను ఎవరైతే అడ్డుకుంటున్నారో వారికి అగ్రవర్ణాల పోకడను మానుకోవాలని బీసీ సంఘం అధ్యక్షుడు రాజ్ కుమార్ హితవు పలికారు.కొంతమంది బీసీలకు పదవులు వస్తుంటే కొంతమంది ఓర్వలేక పోతున్నారని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో మండల బీసీ సంఘం ప్రధాన కార్యదర్శి గర్వందుల శేఖర్ గౌడ్,బీసీ సంఘం గౌరవ అధ్యక్షుడు బండారి బీరయ్య, బీసీ సంఘం సలహాదారుడు ముల్క రాజేశం,మాజీ సింగిల్ విండో చైర్మన్ చిందం తిరుపతి,మాజీ సహకార సంఘం డైరెక్టర్ తోటమల్లేశం, కట్ల సత్తయ్య, చెట్లతిరుపతి,పుల్కం జలపతి,బాగినేని మల్లయ్య,గంగుల కొమురెల్లి, గొల్లపల్లి రామచంద్రం,వరద రాము,కొత్తపెల్లి భాస్కర్,గర్వందుల రాజు గౌడ్,పలుమారు అంజయ్య నాంపల్లి రమణాచారి,అంగలి సంతోష్ బీసీ సంఘాల నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# భీం పోరాట స్ఫూర్తితో ఆదివాసీలు ఉద్యమించాలి

- తెలంగాణ ఆదివాసీ సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ చైర్మన్ పూనెం శ్రీనివాస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ వట్టం ఉపేందర్



**కొత్తగూడ (క్రైమ్ మిర్రర్):** కొత్తగూడ మండల కేంద్రం లో ఆదివాసీ ప్రజా సంఘాల ఆధ్వర్యంలో కొమరం భీం 85 వ వర్ధంతి కార్యక్రమన్ని ఘనంగా నిర్వహించడం జరిగింది. మండల కేంద్రం లో ఉన్న కరెంట్ సబ్ స్టేషన్ నుండి ర్యాలీగా వచ్చి భీం విగ్రహం వద్ద పూల మాలలు వేసి దొర, పటేళ్ల తో ఆదివాసీ జెండా ఎగర వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా విచ్చేసినటు వంటి తెలంగాణ ఆదివాసీ సంఘాల రాష్ట్ర జాయింట్ యాక్షన్ కమిటీ (జాక్) చైర్మన్ పూనెం శ్రీనివాస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ వట్టం ఉపేందర్ పాల్గొని మాట్లాడుతూ ఆదివాసీ హక్కుల కోసం ఆదివాసీ ప్రజల అస్థిత్వం కోసం ఆదివాసీ ప్రజల విముక్తి కోసం ఆదివాసీ 12 గూడాలను ఏకం చేసి నిజాం నవాబు ప్రభుత్వంకు వ్యతిరేకంగా ఆదివాసులకు ప్రత్యేక గోండ్ రాజ్యం స్థాపన కోసం రాగల్ జెండా ఎగురా వేసి జల్ జంగిల్ జమిన్ మావ నాటే మావ రాజ్ నినాదం తో నిజాం ప్రభుత్వంనకు వ్యతిరేకంగా 1928-1940 వరకు ఆసిఫాబాద్ కేంద్రం గా జోడెన్ ఘడ్ గుట్టలను కేంద్రం గా చేసుకొని పోరాటం కొనసాగిస్తుంటే ఒక జాతి ద్రోహి ఇచ్చిన సమాచారం మేరకు నిజాం పోలీస్ ముకలు గోండు వీరుడు భీమ్ ని చుట్టూ ముట్టి తుటాల వర్షం కురిపించారు ఈ పోరాటంలో భీమ్ అమరుడు అయ్యాడు. భీం తో పాటు ఎంతోమంది నీ హత మార్చారు.అశ్వ యుజ శుద్ధ పౌర్ణమి నాడు మరణించిన భీం కు నాటి నుండి నేటి వరకు ఆదివాసీలు అశ్వ యుజ శుద్ధ పౌర్ణమి నాడు భీం వర్ధంతి కార్యక్రమలు ఘనంగా నిర్వహించుకొని భీం పోరాటాన్ని స్ఫూర్తితో,త్యాగన్ని స్మరించుకుంటూ ఆదివాసీలు ఘనంగా నివాళులు అర్పించడం జరుగుతుంది. ఈ సందర్భంగా భీం పోరాటాన్ని ఆదివాసీలు ఆదర్శం గా తీసుకొని ప్రతి గ్రామం నుండి రగులు జెండాని రగిలించి చట్ట బద్ధత లేని లంబాడిలను ఎస్టీ జాబితా నుండి తొలగించే వరకు ఆదివాసీలు ఐక్యంగా ఉచ్చమించి మన రిజర్వేషన్ సాధించుకునే వరకు తెలంగాణ రాష్ట్రంలోని ఆదివాసి సమాజం మొత్తం ఏకతాటి మీదికి వచ్చి పోరాడాలి ప్రభుత్వాల మెడలు వంచి మన రిజర్వేషన్ సాధించుకోవాలని ఈ సందర్భంగా వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో ఆదివాసీ సంఘాల నాయకులు ఈసం సుధాకర్ సిద్ధబోయిన సంజీవ రావు, దనసరి రాజేష్, కుంజ నర్సింగ రావు, బొల్లి సుధాకర్, పెండకట్ల లక్ష్మి నర్సు,కల్తీ నరేష్, పూనేం సందీప్ దొర,ఈసం రామ స్వామి, మల్లెల సారయ్య, ఆదివాసీ దొర పటేళ్ళు పూనేం రామస్వామి, వజ్జ లక్ష్మీ నర్సు, ఆదివాసీ ఉద్యోగ సంఘం నాయకులు కల్తీ ఎల్లయ్య, వాసం వీర స్వామి,పెనక ప్రభాకర్, రేగ పాపారావు, ఈసం సమ్మయ్య, బుర్క వెంకటయ్య,పాయం చిన్న చంద్రన్న,గుమ్మడి సమ్మయ్య, వాసం వెంకన్న, వాసం మునే%శీ%దర్, శ్రీశైలం,బంగారి నరేష్, విజయ్ క్రిష్ణ, వెంకన్న, ప్రకాష్, నిశాంత్, తదితరులు పాల్గొని భీమ్ కు నివాళులు అర్పించారు.

# అత్యంత వైభవంగా వేట వేంకటేశ్వరస్వామి తెప్పోత్సవం



**గార్ల,అక్టోబర్ 10 (క్రైమ్ మిర్రర్):** గార్ల మండలంలోని మర్రిగూడెం వేట వేంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా మంగళవారం తెప్పోత్సవ కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు. దేవాలయం ఎదుట కోనేరులో వేంకటేశ్వరస్వామి సమేత శ్రీదేవి, భూదేవి ఉత్సవ విగ్రహాలను పూలమాలలతో అలంకరించిన శకటం ప్రతిష్టించి తెప్పోత్సవం నిర్వహించారు. ఖమ్మం, మహబూబాబాద్, భద్రాద్రి కొత్తగూడెం, నల్లగొండ, వరంగల్ సూర్యాపేట జిల్లాల నుంచి అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చి తెప్పోత్సవాన్ని వీక్షించి మొక్కులు చెల్లించుకున్నారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరుగకుండా ఎస్సై రియాజ్ పాషా, గార్ల బయ్యారం సీఐ రవికుమార్ ,బయ్యారం ఎస్సై తిరుపతి పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు. ఆర్య వైశ్య సంఘం ఆధ్వర్యం వేంకటేశ్వర స్వామి ప్రసాదం గా పులిహోర ను అత్యంత భక్తి శ్రద్ధలతో పంపిణీ చేశారు. కార్యక్రమంలో గార్ల టిఆర్ఎస్ పార్టీ మండల బాధ్యులు గంగావత్ లక్ష్మణ్ నాయక్,మాజీ మార్కెట్ యార్డు చైర్మెన్ భూక్యా నాగేశ్వర రావు,మల్లిబాబు,



# గార్ల రైల్వే స్టేషనులో మౌలిక సదుపాయాలు కల్పించాలి

- రైల్వే ఉన్నతాధికారులకు వినతి పత్రం అందజేత
- అసంపూర్తి గా ఉన్న అండర్ బ్రిడ్జిని త్వరిగతిన పూర్తి చేయాలి

**గార్ల,అక్టోబర్ (క్రైమ్ మిర్రర్):** గార్ల రైల్వే స్టేషన్‌లో ప్లాట్‌ఫాం స్థలం చాలా పరిమితంగా ఉండడంతో ప్లాట్ పొడవును,కనీసం ఒకటి లేదా రెండు అదనపు ప్లాట్‌ఫామ్‌లు నిర్మించాలనీ రైల్వే డి.ఆర్.యం. కె గోపాలకృష్ణన్, ప్రిన్సిపాల్ చీఫ్ మెడికల్ డైరెక్టర్ నిర్మల నరసింహన్ రాజారాం గారికి గార్ల రైల్వే ప్రయాణికుల కమిటీ ఆధ్వర్యంలో వినతి పత్రం అందివ్వడం జరిగింది. అదేవిధంగా అసంపూర్తిగా ఉన్న వదిలివేసిన అండర్ గ్రౌండ్ బ్రిడ్జి ను సందర్శించి దానిని పూర్తిచేయాలని,రాంపురం గ్రామానికి వెళ్లేందుకు బ్రిడ్జి మంజూరు అయినందున వారి సౌకర్యార్థం అండర్ గ్రౌండ్ బ్రిడ్జి ను ఏర్పాటు చేయాలని,రద్దు కాబడిన నాగపూర్ ప్యాసింజర్ ను పునరుద్ధరించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో కందునూరి ఈశ్వరలింగం, పానుగంటి రాధాక్రిష్ణ, మృదులాకర్ శివాజి, ఏసుమల్ల రాజశేఖర్ పాల్గొన్నారు.

# ప్రతిభకు కొదవలేని గ్రామీణ విద్యార్థులు

- పల్లెటూరి పిల్లల్లో ప్రతిభకు కోదవలేదని టిపిటిఎఫ్ రాష్ట్ర మాజీ ప్రధాన కార్యదర్శి మైస శ్రీనివాస్.

**మహబూబాబాద్, (క్రైమ్ మిర్రర్):** ప్రాథమికోన్నత పాఠశాల బ్రాహ్మణపల్లి విద్యార్థులకు మహబూబాబాద్ కు చెందిన దాతలు శ్రీరంగం నాగరాజు,ఎస్ వి నాగేశ్వరరావు టై, బెల్టులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు ధారావత్ భద్రు అధ్యక్షతన ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన మైస శ్రీనివాస్ మాట్లాడుతూ ఈ పాఠశాల వాతావరణం,పిల్లల క్రమశిక్షణ,హాజరు శాతం చాలా బాగుందని అన్నారు. ఈ విధంగా ప్రభుత్వ పాఠశాలలు ఉంటే తప్పకుండా విద్యార్థుల సంఖ్య పెరిగి,ప్రభుత్వ పాఠశాలలో బలోపేతం అవుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. దాతలు శ్రీరంగం నాగరాజు,ఎస్వీ నాగేశ్వరరావు మాట్లాడుతూ పల్లెటూరు ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న పేద పిల్లలకు మేము చేసిన ఈ సహాయం పెద్దది కాకపోయినా పిల్లల ఆనందం చూసి మాకు సంతోషంగా ఉందని అన్నారు. భవిష్యత్తులో కూడా ఈ పాఠశాలకు మా వంతు సహకారము అందిస్తామని తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు దాతలు శ్రీరంగం నాగరాజు ఎస్వీ నాగేశ్వరరావు కు, దీనికి కారణమైన మైస శ్రీనివాస్,జూలకంటి ప్రభాకర్ పాఠశాలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈదుల పూసపల్లి కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు పూజారి వీరయ్య, ప్రైవేట్ పాఠశాల నిర్వాహకులు జూలకంటి ప్రభాకర్, ఫిజికల్ డైరెక్టర్ చాంప్ల, పాఠశాల ఉపాధ్యాయులు పాలకుర్తి మౌనిక, మాడిశెట్టి సూర్యప్రకాష్,గొట్టిముక్కల పవన్ రాజ్,రాచకొండ ఉపేందర్, కుప్పం సూర్యతేజ, బానోత్ శంకర్, గిద్దె శృతి, విద్యార్థులు పాల్గొన్నారు.



# ప్రవక్త పై అనుచిత వ్యాఖ్యలు చేసిన ఎమ్మెల్యే రాజాసింగ్ పై కేసు నమోదు చేయాలని



**సిర్పూర్(టి) పోలీస్ స్టేషన్ లో ముస్లిం యూత్ ఆధ్వర్యంలో ఎస్సై కు సురేష్ కు ఫిర్యాదు**

**సిర్పూర్(టి) అక్టోబర్ 10 (క్రైమ్ మిర్రర్):** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్ (టి) మండల కేంద్రంలో ముస్లిం యూత్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే రాజాసింగ్ పై కేసు నమోదు చేయాలని ఫిర్యాదు చేశారు. ప్రవక్త పై అనుచిత, అవమానకరమైన వ్యాఖ్యలు చేసిన గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ పై కేసు నమోదు చేయాలని ఎస్సై సురేష్ కు ఫిర్యాదు చేశారు.అనంతరం ముస్లిం యూత్ మాట్లాడుతూ!మధ్యప్రదేశ్లో జరిగిన ఓ కార్య క్రమంలో ముస్లింల మనోభావాలు దెబ్బతినేలా రాజాసింగ్ అనుచిత వ్యాఖ్యలు చేశారంటూ,ఇటీవల జరిగిన ఒక ర్యాలీలో ప్రవక్త మొహమ్మద్ ముస్తఫా సల్లల్లాహు అలైహి వసల్లం గురించి అవమాన కరమైన వ్యాఖ్యలు చేశారని అట్టి వ్యాఖ్యల వీడియో సోషల్ మీడి యా ప్లాట్ఫామ్లలో వైరల్గా మారాయని ప్రపంచంలో ఉన్న ముస్లింల మనోభావాలు దెబ్బతీసే విధంగా మాట్లాడి అలజడి సృష్టి స్తు ప్రశాంతంగా ఉన్న వాతావర ణంలో గొడవలు సృష్టించడానికి ముస్లింలపై చిచ్చు పెడుతూ గొడవలకు కారణమవుతున్న గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ పై వెంటనే కేసు నమోదు చేయాల ని ఎస్సై సురేష్ కు ఫిర్యాదు చేశారు.ఇప్పటికే రాజసింగ్ పై శాలిబండ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు మేరకు అక్కడి పోలీసులు ఎమ్మె ల్యే రాజాసింగ్ పై బిఎన్ఎస్ చట్టం ఐటీ చట్టంలోని సెక్షన్ల కింద శాలి బండ పోలీసులు కేసు నమోదు చేసి చేశారని గుర్తు చేశారు. ముస్లింల మనోభావాలు దెబ్బతీసే విధంగా ప్రవక్తపై అవమానకర మైన వ్యాఖ్యలు చేసిన గోషామ హల్ ఎమ్మెల్యే రాజాసింగ్ పై సిర్పూర్ (టీ) లో కూడా కేసు నమోదుచేసి చట్టపరమైన చర్య లు తీసుకోవాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాన్ని,సిర్పూర్ (టి) ముస్లిం యూత్ యువకులు డిమాండ్ చేశారు.లేనియెడల రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు ముమ్మరం చేస్తామని హెచ్చ రించారు.ఈ కార్య క్రమంలో సిర్పూర్ (టి) మండల కేంద్రానికి చెందిన ముస్లిం యువకులు పాల్గొన్నారు.

# సిర్పూర్(టి) రేంజ్ పరిధిలోని మాకిడి రైల్వే స్టేషన్ సమీపంలో ఆవుపై పులి దాడి

**నవ్వేగాం కు చెందిన జున్గారే శివరాం కు చెందిన ఆవు మృతి నష్టపరిహారం అందిస్తాం**

**అటవీ జంతువులను హాని తలపెట్టదు.అటవీ జంతువు లను హింసించడం ఇబ్బందులు కలిగించడం చట్టరీత్యా నేరం**

**జంతువులను హాని కలిగిస్తే అనిమల్ యాక్ట్ జంతు ప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుంది**

**సిర్పూర్ (టి) ఇంచార్జి ఎఫ్ఆర్ఓ ప్రవీణ్ కుమార్**

**(క్రైమ్ మిర్రర్):** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్(టి)మండలంలో పెద్ద పులి హల్ చల్ మండల కేంద్రంలో ఆవు పై పులి దాడి మృతి చెందిన ఆవు ఇన్చార్జి ఎఫ్ఆర్ఓ ప్రవీణ్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం మేతకు వెళ్లిన నవ్వేగావ్ కు చెందిన జునుగారే శివరాం కు చెందిన ఆవు పై పెద్దపులి దాడి చేయడంతో ఆవు మృతి చెందిం దని అన్నారు. మృతి చెందిన ఆవుకి మూడు సంవత్సరాలు వయసు ఉంటుందని ఈ దాడి సిర్పూర్ (టి) పరిధిలోని మాకు డి రైల్వే స్టేషన్ సమీపంలో జరిగిం దని అన్నారు. పెద్దపులి దాడిలో మృతి చెందిన ఆవు యజమాని జునుగారే శివరాంకు ప్రభుత్వ పరంగా నష్టపరిహారం అందిస్తా మని అన్నారు.మండల కేంద్రంలో పెద్దపులి సంచారిస్తుందని ప్రజలు జాగ్రత్తగా ఉండాలని అడవికి వెళ్లే టప్పుడు గుంపులుగా వెళ్లాలని పశువుల కాపారులు జంతువు లను మేతకు తీసుక వెళ్లేటప్పుడు హుషారుగా ఉండాలని అన్నారు. జంతువులను హాని తలపెట్ట వద్దని, వారిని హింసాత్మకంగా వేటాడకూడదని అన్నారు. జంతువులను హాని తలపెట్టిన, హింసించిన, చంపిన



ఎనిమల్ యాక్ట్ ప్రకారం చట్టపరమైన చర్యలు తీసుకుంటామని అన్నారు. అడవిజంతువుల దాడిలో మృతి చెందిన పెంపుడు జంతువులకు ప్రభుత్వ పరంగా నష్టపరిహారం అందిస్తామని ఇన్చార్జి ఎఫ్ఆర్ఓ ప్రవీణ్ కుమార్ తెలిపారు.



# జాతీయ కాంగ్రెస్ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే ను పరామర్శించిన మంత్రి

**వివేక్ మంచిర్యాల, 10, (క్రైమ్ మిర్రర్):** తెలంగాణ రాష్ట్ర మంత్రి వివేక్ వెంకటస్వామి కాంగ్రెస్ జాతీయ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే ను పరామర్శించారు. ఈ సందర్భంగా రాష్ట్ర అభివృద్ధి, యువత ఉపాధి అవకాశాలపై వివిధ అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా మంత్రి వివేక్ వెంకటస్వామి మాట్లాడుతూ, తెలంగాణ యువత దేశవ్యాప్తంగా మాత్రమే కాక అంతర్జాతీయ స్థాయిలో కూడా కీలక పాత్ర పోషిస్తున్నారని, రాష్ట్ర అవసరాలను దృష్టిలో ఉంచుకొని యువతకు అన్ని రంగాల్లో శిక్షణ ఇచ్చి ఉపాధి కల్పించడానికి చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఫెడరల్ ఎంప్లాయ్మెంట్ ఏజెన్సీ , గోథే జెంట్రమ్ హైదరాబాద్, జర్మనీ ప్రముఖ కంపెనీల భాగస్వామ్యంతో 'టామ్కామ్' ప్రాజెక్ట్ను విజయవంతంగా ముందుకు తీసుకెళ్తున్నట్లు వివరించారు. "ఆస్బిల్డింగ్ ప్రోగ్రామ్" కింద టెక్నికల్ ట్రేడ్స్, లాజిస్టిక్స్, కన్స్ట్రక్షన్ వంటి రంగాల్లో అత్యుత్తమ శిక్షణ అందిస్తు న్నారు. అలాగే, 'ట్రిపుల్ విన్' ప్రాజెక్ట్ కింద జర్మనీ సహకారంతో అర్హత కలిగిన తెలంగాణ నర్సులకు ఉచితంగా జర్మన్ భాషా శిక్షణ అందించి, జర్మనీలో ఉద్యోగా వకాశాలు కల్పిస్తున్నామని, 'బ్రిడ్జింగ్ బార్డర్స్' ప్రోగ్రామ్ ద్వారా నర్సింగ్ విద్యార్థులకు డిగ్రీతో పాటు జర్మన్ భాషలో శిక్షణ అందజేస్తున్నామన్నారు. ఈ పైలెట్ ప్రాజెక్ట్ను నిమ్స్, టీఎస్ఆర్టీసీ నర్సింగ్ కాలేజీలలో విజయవంతంగా ప్రారంభించామని మంత్రి వివేక్ వెంకటస్వామి తెలిపారు.

# ఎన్ఎస్ఎస్ స్పెషల్ ఆఫీసర్ తూడురూ దత్తాత్రేయ ఆధ్వ ర్యంలో

**నీడనిచ్చే100 చెట్లను నాటిన ప్రిన్సిపాల్,సిబ్బంది విద్యార్థుల**




**సిర్పూర్(టి) అక్టోబర్ (క్రైమ్ మిర్రర్):** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్(టి) మండల కేంద్రంలోని వేంపల్లి గ్రామంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ తరపున స్పెషల్ఆఫీసర్ తూడూ రు దత్తాత్రేయ ఆధ్వర్యంలో కళాశాల విద్యార్థిని విద్యార్థులతో కలిసి నీడనిచ్చే 100 చెట్లను నాటారు. ఎన్ఎస్ఎస్ స్పెషల్ ఆఫీసర్ తూడూరు దత్తాత్రేయ మాట్లాడుతూ! ఎన్ఎస్ఎస్ యూనిట్ 7 రోజుల స్పెషల్ క్యాప్స్ సందర్భంగా 5వ రోజు కార్యచరణ లో భాగంగా సిర్పూర్(టి)మండల కేంద్రంలోని వేంపల్లి గ్రామంలో ఎన్ ఎస్ ఎస్ విద్యార్థిని విద్యార్థులతో కలిసి ప్లాంటేషన్ ప్రోగ్రాంను ఘనం గా నిర్వహించామని అన్నారు. అందులో భాగంగా ప్రైమరీ స్కూ ల్,గ్రామపంచాయతీ మరియు విలేజ్లో వివిధ ప్రాంతాలలో కాను గా, గుల్మోహన్ వివిధ రకాలైన క్రీడనిచ్చే 100చెట్లను ఎన్ఎస్ఎస్ విద్యార్థులు ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ తూడూరు దత్తాత్రేయ ఆధ్వర్యంలోకళాశాల ప్రిన్సిపాల్ శ్రీదేవి,వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ లక్ష్మీనరసింహం,లెక్చరర్స్ దేవేందర్,వెంకటేశం,అసిస్టెంట్ ప్రొఫెసర్ శారదా,కరీం లతో కలసి నీడనిచ్చే 100 చెట్లను నాటామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ విద్యార్థిని/విద్యా ర్థులు, కళాశాల నాన్ టీచింగ్ సిబ్బంది సత్యనారాయణ, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.